రాగం :  రచన :

తాళం :  సంగీతం :

గానం :

# 137. ఆకుపచ్చని దీపం

ప॥ ఆకుపచ్చ దీపంలా అదిగో ఆ చెట్టు
సేదదీరు తరుణానికి పదిమేడల పెట్టు
ఎండవేళ అలసిపోయి తన చెంతకు చేరితే
తనువు నిమిరి, కుశలమడుగు, అమ్మకు సరిజట్టు

చ॥1 ఋతువుల దొర రాక తోటి కొమ్మపూతపట్టు
లేతచివురు విడెముసేసి పికము కూతపట్టు
అందాలకు గంధాలకు ఆమె ఆటపట్టు
వరూధినులు వేవురైన అపుడు తీసికట్టు

చ॥2 ఆకురాలు కాలానికి ఆశల్లే నిలుస్తుంది
మోడువడిన జీవికను ఓరిమితో గెలుస్తుంది
ప్రాణకోశ వాహికలో ఊపిరల్లే తిరుగుతుంటే
పరుల కొఱకు బ్రతకాలని తనను చూస్తే తెలుస్తుంది